# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక



Pallavi Bhonagiri
Insurance Advisor
95330 82971
70137 85232
pallavibhongiri@gmail.com
Karmanghat, Hyderabad
Multi-Line Agent
Motor - Life - Health
We Find Your Best Rate



సంచిక :159 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి , నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగరం శనివారం 13-7 -2024 వెల : .రూ. 5.00




## సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ కు ఊరట

- –ఢిల్లీ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ,** సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ కు ఊరట లభించింది. ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఢిల్లీ లిక్కర్ ఈడీ మనీలాండరింగ్ కేసులో ఆయనకు ధర్మాసనం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ కేసులో అరెస్టయినందున ఆయన తిహార్ జైల్లోనే ఉండనున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో తన అరెస్ట్ అక్రమం అని కేజీవ్రాల్ వేసిన పిటిషన్ ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసినట్టు జస్టిస్ సంజీవ్

-మిగతా 2 లో



## బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

–బ్రాహ్మణ పరిషత్‌ను నిర్వీర్యం చేసే కుట్ర

–మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్,
బ్రాహ్మణ సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీమంత్రి హరీశ్ రావు విమర్శించారు. సంక్షేమ పరిషత్ ద్వారా అమలుచేసే పథకాలు నిలిచి పోయాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ బ్రాహ్మణసంక్షేమ పరిషత్ అగమ్యగోచరంగా కావడం బాధాకరమని చెప్పారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. విద్య, స్వయం ఉపాధి, వేద విద్యకు ప్రోత్సాహం కోసం అమలు చేసిన పథకాలు ఆగిపోవడం విచారకరమని అందులో పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన



- నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు
- 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు
- జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ప్లెక్సీలు తొలగించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

జులై 12 (చైతన్య గళం)–హైదరాబాద్,
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ హైడ్రా విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... హోర్డింగ్స్, ప్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు

-మిగతా 2 లో



## జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన

–ఎమర్జెన్సీపై కేంద్రపై కీలక నిర్ణయం

–ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా ప్రకటన

న్యూఢిల్లీ,
కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు.

-మిగతా 2 లో



## 16న కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం భేటీ

- ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం... ధరణిపైనా చర్చ
- లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్
- విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం
- వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు

2



## రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

- ప్రజాధనం సద్వినియోగం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి పథకం అమలు
- రైతులను రెచ్చగొట్టే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన రైతులకే పథకాలు అందాలన్నదే మా లక్ష్యం
- వనపర్తి అభిప్రాయ సేకరణలో మంత్రుల స్పష్టీకరణ

జులై 12 (చైతన్య గళం)–వనపర్తి
రైతులకు తాము ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాధనం సద్వినియోగం చేయాలనే రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. రైతుభరోసాను అసలుసిసలు రైతులకే అమలు చేస్తామని అన్నారు. శుక్రవారం వనపర్తిలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కోసం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కూడిన

-మిగతా 2 లో


## గాంధీ భవన్‌కు తెలంగాణ భవన్‌కు తేడా లేదు



- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- భాజాపా కార్యవర్గ సమావేశంలో కిషన్ రెడ్డి

జులై 12 (చైతన్య గళం)–హైదరాబాద్,
అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చేది భాజపా ఒక్కటేనని చెప్పారు. గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదని కాంగ్రెస్, భారాసలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. శంషాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాజపా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరుకాగా.. రాష్ట్రానికి చెందిన మరో కేంద్రమంత్రి

-మిగతా 2 లో



## చెత్తతో సంపదను సృష్టిద్దాం

- ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే మనుగడ
- పంచాయితీల్లో చెత్తతో అనేక ఉపయోగాలి
- నీటి కాలుష్యాన్ని అరికట్టాలన్నదే సంకల్పం
- పిఠాపురం నుంచే ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తాం
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

2

# సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ కు ఊరట

(మొదటి తరువాయి)

కన్నా ధర్మాసనం తెలిపింది. గత నెల 27వ తేదీన ఢిల్లీ లిక్కర్ కేసులో కేజీవ్రాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిహార్ జైల్లో కేజీవ్రాల్ ఉన్నారు. ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కేజీవ్రాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజీవ్రాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజీవ్రాల్, ఈడీ వాదనల అనంతరం మే 17న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఆ తరవాత జూన్ 20న కేజీవ్రాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయగా... మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

# జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన

(మొదటి తరువాయి)

ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం' అని అమిత్ షా రాసుకొచ్చారు. ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే. ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జేపీ, ఆద్వాణీ, వాజ్‌పేయీ, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ.. ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

(మొదటి తరువాయి)

సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ 'కొందరు నాయకులు, ప్రతిపక్షాలు రైతుభరోసాపై రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నాయి. దీన్ని తిప్పి కొట్టాలి. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే బేషజాలు లేకుండా వాటిని స్వీకరిస్తాం. రైతుభరోసా స్కీమ్‌పై ఎలాంటి అపోహలు వద్దని, ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి స్కీమ్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందరి అభిప్రాయాలు తెలుసుకునేందుకే రైతు భరోసా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం దృష్ట్యా రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని లక్ష్యంతో అందరి అభిప్రాయం, సలహాలు, సూచనలు తీసుకొని అన్ని జిల్లాలను క్రోడీకరించి చట్టసభలలో ప్రస్తావనకు తీసుకువచ్చి ఈ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ది చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మేధావుల అభిప్రాయం మేరకే రైతుభరోసా అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సాగుకు పనికిరాని భూములకు రూ. 25 వేల కోట్ల రైతుబంధు ఇచ్చి నిధులు దుర్వినియోగం చేశారన్నారు. సీఎం మనసులో రైతుల పంటలకు బీమా ఇచ్చే ఆలోచన ఉందన్నారు. మద్దతుధర అందించి రైతులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా అమలు చేయడంలో ప్రతి ఒక్కరి అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని, అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సముచిత ప్రణాళిక ద్వారా రైతు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజా క్షేత్రంలో సూచనలు, సలహాలు తీసుకొని ప్రజల సమ్మతితో అమలు చేయడం జరుగుతుందని, ప్రజాధనాన్ని ప్రజలకు ప్రతినిధులుగా న్యాయబద్ధంగా అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపార

# బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన

(మొదటి తరువాయి)

తీసుకోవాలని, నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. . ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

# బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో అసలు బ్రాహ్మణ పరిషత్ ఉన్నట్టా? లేనట్టా అనే ఆందోళన బ్రాహ్మణ సామాజికవర్గంలో నెలకొన్నదని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కోసం కేసీఆర్ ఏటా రూ.100 కోట్లు కేటాయించారని చెప్పారు. 'వివేకానంద' పేరుతో విదేశీ విద్యా పథకం, 'శ్రీ రామానుజ' పేరుతో ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం, 'వేదహిత' పేరుతో వేద పాఠశాలలకు వేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రతి నెల వేద శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం, బ్రాహ్మణ యువతకు పోటీ పరీక్షల శిక్షణ వంటి పథకాలను అమలు చేసి ఎంతోమంది పేద బ్రాహ్మణ కుటుంబాల్లో వెలుగులు నింపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, విదేశీ విద్యా పథకం కింద 780 మంది పేద బ్రాహ్మణ విద్యార్థుల కోసం రూ.20 లక్షల చొప్పున ఖర్చు చేసింది. 436 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ అందించింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా 5,074 మందిని గుర్తించి, రూ.150 కోట్ల ఆర్థిక భరోసా కల్పించింది. ఇవే కాకుండా, బ్రాహ్మణుల గౌరవాన్ని మరింత పెంచేలా దేశంలోనే తొలిసారిగా, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో రూ.12 కోట్లతో పది ఎకరాల విస్తీర్ణంలో విప్రహిత బ్రాహ్మణ సదన్ నిర్మించి, బ్రాహ్మణ సంక్షేమం విషయంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో సంక్షేమ పరిషత్ ద్వారా అమలు చేసే పథకాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా మీరు స్పందించి, ఎంతో మంది పేద బ్రాహ్మణులకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరుతున్నాను.

# 16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం భేటీ

-ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం...
ధరణిపైనా చర్చ
-లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై
డిస్కషన్
-విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం
-వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల
ఏర్పాటు



హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండా ఖరారయ్యింది. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తొమ్మిది అంశాలే ఎజెండాగా నిర్వహించబోయే ఈ సమావేశంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం ఆరా తీయనున్నారు. ఇందులో ప్రజాపాలన దరఖాస్తుల గ్రౌండింగ్, అమలు ప్రస్తుత పరిస్థితిపై చర్చించనున్నారు. దీంతో పాటు ధరణిపై ప్రభుత్వం సబ్ కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వస్తున్న అభ్యంతరాలు.. వాటికి పరిష్కార మార్గాలపైనా సమావేశం చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల సమస్యలపైనా డిస్కస్ చేయనున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనందున పాఠశాలలు, గురుకులాల్లోని అంశాలపై చర్చ జరగనుంది. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు

# గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదు

(మొదటి తరువాయి)

బండి సంజయ్, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపాకు ఓట్లు, సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. ఆయన సొంత జిల్లాలోనూ భాజపాదే ఆధిపత్యం. పార్టీ ఓటు బ్యాంకు 14 నుంచి 35 శాతానికి పెరగడం సాధారణ విషయం కాదు. పదేళ్లు పాలించిన భారాస ఒక్క ఎంపీ సీటు గెలవలేక ప్రజాగ్రహానికి గురైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయింది. ఆ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. వంద రోజులు దేవుడెరుగు.. ఎనిమిది నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ఫిరాయింపుల విషయంలో కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ వెళ్తోందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని, ఇప్పటివరకు ఎందుకు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై విద్యార్థులు, మహిళలు పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని, రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణను దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు పంపుతున్నారని ఆరోపణలు చేశారు. బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని, బిఆర్ఎస్-బిజెపి ఎప్పటికి ఒక్కటి కాదు అని, కాంగ్రెస్-బిఆర్ఎస్ ఒక్కటి అని తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలే లక్ష్యంగా కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. పార్టీలో చేరికలపై బీజేపీ కార్యవర్గం ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుంటామని బండి సంజయ్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# చెత్తతో సంపదను సృష్టిద్దాం

-ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే మనుగడ
-పంచాయితీల్లో చెత్తతో అనేక ఉపయోగాలి
-నీటి కాలుష్యాన్ని అరికట్టాలన్నదే సంకల్పం
-పిఠాపురం నుంచే ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తాం
-అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం
పవన్ కళ్యాణ్

అమరావతి,

చెత్త నుంచి కూడా సంపద సృష్టించి ఆదాయం పెంచుకునేలా మార్గాలు అన్వేషించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సూచించారు. ఇదే లక్ష్యంతో సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. తాడేపల్లిలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఆ శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలిసారి కార్యాలయానికి వచ్చిన ఆయనకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పవన్ సందర్శించారు. అనంతరం ఎస్ఎల్ఆర్ఎం వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు.. భీమవరం, పిఠాపురం, గొల్లప్రోలు లో ఈ ప్రాజెక్ట్ అమలు చేస్తున్నట్లు వివరించారు. డ్రైనేజ్ టు డైమండ్ అనే కాన్సెప్ట్‌తో ఈ ప్రాజెక్టును రూపొందించారని ఎల్ఎల్ఆర్ఎం రిసోర్స్ ప్రతినిధి శ్రీనివాసన్ పేర్కొన్నారు. 12 గంటల్లో చెత్తను కలెక్ట్ చేయగలిగితే అది సంపదే అవతుందని.. పనికి రాని చెత్త వేరే అవసరాలకు సంపదగా మారుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో తొలిసారిగా ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్ట్ చేపడతున్నామని.. శ్రీనివాసన్ గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్నారని చెప్పారు. ప్రజలు సైతం ఈ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దీనిపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్‌ను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. 'పంట కాల్వ కనిపిస్తే కొందరు డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. పంచభూతాల్లో నీరు ఉంది. నీటిని మనం పూజలకు ఉపయోగిస్తాం. అలాంటి జలాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాలి.

# అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం






వనపర్తి జులై 12 (చైతన్య గళం): రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ సభ్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అయితే ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయం స్వీకరించి, శాసన సభలో పెట్టి అందరి ఆమోదంతో విధివిధానాలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న మరో కమిటీ సభ్యుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధి తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు. రైతు భరోసాను ఏ విధంగా అమలు చేస్తే బాగుంటుందో రైతులనే అడిగి తెలుసుకునేందుకు, రైతుల అందరి అభిప్రాయానికి అనుగుణంగా రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. వంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాల వద్ద అని మీ అభిప్రాయం చెప్పల్సిందిగా రైతులను సూచించారు. రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి 8 లక్షల కోట్లు అప్పు ఉన్నదని, రైతులకు న్యాయం చేయాలి, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రైతుల అభిప్రాయం మేరకు రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతం కు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారుఅనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల ఎకరాలు ఉన్నవారికి, ఇప్పటికే వెంచర్లు అయిన వాటికి, కొండలు, గుట్టలకు, ఇంకం ట్యాక్స్ పరిధిలో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని అదే సమయంలో రైతుకు సైతం ఇవ్వాలన్నారు. సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు ఎరువులు యంత్రాలు ఇవ్వాలని అదేవిధంగా రైతు భరోసాతో పాటుగా పంటకు అదనంగా బోనస్ చెల్లించాలని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. మరికొంత మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసా కు బదులుగా పంట గిట్టుబాటు ధరకు అదనంగా బోనస్ చెల్లిస్తే రైతులు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెడతారని సూచించారు.

కమిటీలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు శాసన సభలో పెట్టి చర్చించి, చట్ట సభ ద్వారా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఒక కుటుంబంలో 10 ఎకరాల భూమి ఉన్న రైతుల వరకు రైతు భరోసా ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయాన్ని తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట నుండి వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గద్వాల నుండి కృష్ణ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబ్ నగర్ కలెక్టర్లు విజయెందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సీక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## కల్వకుర్తి-మద్దిమడుగు బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే



కల్వకుర్తి జులై 12 (చైతన్య గళం): కల్వకుర్తి శాసనసభ సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి పట్టణంలో ఇందిరానగర్ లో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరానగర్లో 40 యేండ్లుగా కరెంట్ పోల్స్ వలన ఇబ్బందులు తొలగించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి ఆర్ టి సి బస్సుల నూతన సర్వీసులను (కల్వకుర్తి నుండి మద్దిమడుగు మరియు చారకొండ) ప్రారంభించారు. అధికారులు ఆర్ మ్ శ్రీదేవి, డి ఎం సుబాషిణి పాల్గొనగా కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బస్సు నడిపడం జరిగింది. తదుపరి జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించరు.

## టీఆర్ఎస్ నాయకుని పరామర్శించిన రావుల



వనపర్తి జులై 12 (చైతన్య గళం): వనపర్తి 22వ వార్డుకు చెందిన గొల్ల. పెద్ద బాలయ్య అనారోగ్యంతో హైదారాబాద్ బసవ తారకం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బి. ఆర్. ఎస్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల పర్యవేక్షకులు,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి బాలయ్య ను పరామర్శించి వైద్యులకు సూచనలు చేశారు. బాలయ్య కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాలయ్య ధైర్యంగా ఉండాలి అని అన్నివిధాలుగా తాను అండగా వుంటానని అన్నారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట నందిమల్ల. అశోక్,మాధవ్ రెడ్డి,నరేష్,శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## గుండాల గ్రామంలో దేవాదాయ కమిటీ ఏర్పాటు



వెల్దండ జూలై 12 (చైతన్య గళం): గుండాల గ్రామంలో నీ శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవాలయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రతేక అధికారి, ఆలయా ఈ ఓ ప్రసాద్, ప్రధాన అర్చకులు శివప్రసాద్ శర్మ, నరహరి శర్మ సంతోష్ శర్మ సురేష్ శర్మ మరియు గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి ,కొమ్ము కృష్ణ, కొమ్ములింగం ,తదితరులు కలిసి ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఆలయ చైర్మన్ గా మల్లెపల్లి సందీప్ రెడ్డి, మెంబర్లుగా కొమ్ములింగం ,వావిళ్ళ తిరుపతయ్య, కొమ్ము అంజయ్య ,బి మల్లయ్య ,ఎం పద్మమ్మ ,ఈ అరుణ్ కుమార్ ,లను ఎన్నుకోవడం జరిగింది .వీరిని ఆలయ అర్చకులు మరియు గ్రామ పెద్దలు సన్మానం చేసి ఆశీర్వదించారు.

## ఓయూ నుండి డాక్టరేట్ పొందిన మేడిగడ్డ తండావాసి



ఆమనగల్లు జూలై 12 (చైతన్య గళం): మేడిగడ్డ తండా గ్రామానికి చెందిన N.రమేష్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ నుండి డాక్టరేట్ పొందడం జరిగింది ప్రొఫెసర్ చెన్నప్ప మార్గదర్శకత్వంలో 'పాలసీ హోల్డర్స్ సాటిసిఫ్యాక్షన్ టువార్డ్స్ సర్వీసెస్ ఆఫర్ బై లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏ స్టడీ విత్ రెఫరెన్స్ టు హైదరాబాద్ డిస్ట్రిక్ట్" అనే టాపిక్ పైన పరిశోధన చేసి చేసినందుకు గాను ఈ అవార్డును యూనివర్సిటీ రమేష్ నాయక్ ఇవ్వడం జరిగింది, తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయినప్పటికీ ఉన్నత చదువులపై ఉన్నటువంటి ఆసక్తితో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంకంలో పీజీని పూర్తిచేశారు, ఒకవైపు చదువుతోపాటు మరోవైపు తెలంగాణ ఉద్యమంలో చురుకైన విద్యార్థిగా యూనివర్సిటీలో పనిచేశారు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో వివిధ హోదాలో 10 సంవత్సరాల పాటు పనిచేసి అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించారు, ముఖ్యంగా గిరిజన విద్యార్థుల యొక్క సమస్యలపై అనేక ఉద్యమాలు చేశాడు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డాక్టరేట్ అవార్డు రావడానికి సహకరించినటువంటి తల్లిదండ్రులకు, ప్రొఫెసర్లకు, మిత్రులందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్యార్థి సంఘ నాయకులు, గిరిజన విద్యార్థులు రమేష్ కు అభినందనలు తెలిపారు.

# క్యాబినెట్ తీర్మానం తోనే రైతు భరోస

**-సంక్షేమ హాస్టల్లో బలోపేతానికి అధికారులు కృషి చేయాలి**

**-గురుకుల సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే మెగా రెడ్డి**

వనపర్తి జులై 12 (చైతన్య గళం): వనపర్తి నియోజకవర్గంలోని సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డిలు సూచించారు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జంగిడిపురం లో ఉన్న సమీకృత ఎస్సి గిరిజన సంక్షేమ హాస్టలను సందర్శించారు హాస్టల్ గదులు డార్మెంటు పరిశీలించి విద్యార్థులతో వారు ముచ్చటించారు మెనూ ప్రకారం భోజన వసతి ఇతర సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు అందరికీ తెలుసుకున్నారు. తెలంగాణలో గురుకులాలు వచ్చాక సంక్షేమ హాస్టళ్లకు విద్యార్థులను పంపించడంలో తల్లిదండ్రులు వెనకంజ వేస్తున్నారని పాఠశాలలు ఆస్తులు వేరువేరుగా సుదీర్ఘంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారికి రవాణా కోసం ఆటోలను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని వారన్నారు ప్రజా ప్రభుత్వం లో ప్రజల అభిప్రాయాలు తీసుకున్న కే నిర్ణయాలు ఉంటాయని జరగబోయే క్యాబినెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు అందరితో అభిప్రాయాలు తీసుకొని రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని వారన్నారు రైతులు కౌలు రైతుల మధ్య విభేదాలు ఉన్నాయని భూ యాజమాన్య హక్కులు రైతులకు కౌలు పొందే హక్కు కాలుదారుకు ఉండేలా విధివిధానాలు రూపొందించినట్లు వెల్లడించారు వనపర్తి గద్వాల



నాగర్ కర్నూల్ జిల్లాలో విద్య వైద్య పరంగా అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు అంతకుముందు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సందర్శించి చిన్నారులతో ఆటలాడారు అక్కడ రాష్ట్రవ్యాప్తంగ బాలికలకు ఇస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ శిక్షణ వివరాలు అడిగి వ్యాయామ ఉపాధ్యాయులతో తెలుసుకున్నారు అనంతరం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు వర్షాకాలం సీజన్లో సంక్షేమ హాస్టల్లో దోమలు వల్ల విద్యార్థులకు జ్వరాలు వస్తుందని మంచినీటి వసతి దోమల మందు హాస్టల్లో పిచికారి చేసి పరిసర పరిశుభ్రంగా ఉంచి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని అందుకు అధికారులు ఉద్యోగులు శ్రద్ధ వహించాలని సూచించారు మరో మారు రాష్ట్రాల సందర్శనం చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి లక్కాకుల సతీష్ కౌన్సిలర్ సత్యం సాగర్ తో పాటు నేతలు ఉన్నారు

# నూతన సి సి రోడ్ల ప్రారంభం



కుత్బుల్లాపూర్ 12జులై (చైతన్య గళం)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంతోష్ నగర్ కొత్త సిసి రోడ్ల పనులు పూర్తి అయిన సందర్భంగా సంతోష్ నగర్ కమిటీ వారి ఆధ్వర్యంలో కొత్త సీసీ రోడ్లకు రిబ్బన్ కట్ చేసిన 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బస్తి నాయకులు.కుత్బుల్లాపూర్ బి . ర్.ఎస్ సీనియర్ నాయకులు.. తదితరులు పాల్గొనడం జరిగింది.. అలాగే సంతోష్ నగర్ లో మిగతా సమస్యలు ఉన్న వీధుల్లో పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.పక్కన ఉన్న రాజుల స్వామి నగర్ మరియు పాండు బస్తీలలో కూడా పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.. త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# తాగునీటి బోరు ఏర్పాటు



ఊరుకొండ జులై 12 (చైతన్య గళం):
కోరుకొండ మండలం కోరుకొండ పెట్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాహిదొద్దిన్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాహిదొద్దిన్ కాలనీలోని తాగునీటి సమస్యను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం బోరు వెయ్యడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ, ఎస్టీహాస్టల్లో నాసిరకం భోజనం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు



వనపర్తి జూలై 12 (చైతన్య గళం):
వనపర్తి ఎస్సీ ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యతలేని నాసిరకం భోజనం అందిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా నేత గోపాలకృష్ణ విమర్శించారు. జంగిడి పురం లోని ఎస్సీ ఎస్టీ కళాశాల, పాఠశాలల హాస్టల్ లను సందర్శించగా ఈ విషయం వెల్లడైందన్నారు. బియ్యం, పప్పు, కారం తదితర నిత్యవసర సరుకులు నాసిరకంగా ఉన్నాయన్నారు. అన్నం ముక్క వాసన వస్తుందని, పప్పు నీళ్లను తలపిస్తోందని విమర్శించారు. డేటు ఎక్స్పైరీ అయిన కారం వంటల్లో వాడుతున్నట్లు తేలిందన్నారు. నాసిరకంగా ఉన్న బియ్యం, ఎక్స్పైరీ అయినా కారంపొడి తదితర వస్తువులను వాపస్ పంపాలని వార్డెన్లకు చెప్పామన్నారు. పోషక విలువలు గల ఆహారం విద్యార్థులకు అందటం లేదన్నారు. పోషక విలువలు లేని భోజనంతో విద్యార్థులు ఎలా ఆరోగ్యంగా ఉంటారని ప్రశ్నించారు. ఆరోగ్యవంతంగా లేని పిల్లలు ఎలా చదువుల్లో రాణిస్తారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు భోజనం వసతులను తనిఖీ చేయాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు భోజనం, వసతులు కల్పించకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ హాస్టల్లో భోజనం, వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, నాయకులు గణేష్, అరవిందు, నాని, యశ్వంత్, శివ, చరణ్ ,బన్నీ, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాజ్ పూర్ హయత్ నగర్ బస్ పున:ప్రారంభం



ఇబ్రహీంపట్నం జూలై 12 (చైతన్య గలం):
రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం TGRTC డిపో నుంచి హయత్ నగర్ బస్ ను శుక్రవారం అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ వద్ద గ్రామస్థులు గ్రామ పెద్దలు ఇబ్రహీంపట్నం డిపో అధికారులతో కలిసి పున: ప్రారంభించారు . రోడ్డు మరమత్తుల కారణంగా బస్సు ను నిలిపివేయగా ఇటీవల అనాజ్ పూర్ గ్రామ పెద్దలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అధికారులతో మాట్లాడి బస్సు ను నడుపాలి RTC అధికారులకు సూచించారు. ఈరోజు బస్సు పున:ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఇబ్రహీంపట్నం డిపో అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

# కాలయాపన చేసేందుకే అభిప్రాయ సేకరణ

**-రైతుల ముసుగులో సెలెక్టెడ్ కాంగ్రెస్ నాయకులు**
**-రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకూ రైతు భరోసా ఇవ్వాలి**
**-జర్నలిస్టులకు చేసిన అవమానం పట్ల ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి**
**- బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్**



వనపర్తి జూలై 12 (చైతన్య గళం):
రైతు భరోసా పై అభిప్రాయ సేకరణలో బాగంగా ఉమ్మడి జిల్లా రైతుల సమావేశం ఒక ప్రహసనంగా,మొక్కుబడిగా నిర్వహించారని,
వ్యక్తిగతంగా రైతుల దగ్గరకు వెళ్లి అభిప్రాయాలు సేకరించాల్సిన సబ్ కమిటీ భద్రత నడుమ,రైతుల ముసుగులో నిర్ణయించిన కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల,ప్రభుత్వ మద్దతుదారుల అభిప్రాయాలు విని ముగించాడాని మరియు సబ్ కమిటీ రైతుల ముఖాముఖి సంభాషణలు బయటి ప్రపంచానికి తెలియ జేసే జర్నలిస్టులపై ఆంక్షలు విధించి లోపలికి అనుమతించకపోవాడాన్ని బి.ఆర్.యస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని టిఆర్ఎస్ పార్టీ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సాగులో ఉన్న భూమికి,రాష్ట్రములో ఎన్ని ఎకరాలు రైతు కలిగిఉంటే అన్ని ఎకరాలకు వర్షాకాలం, యాసంగి రెండు పంటలకు ఏకరాకు రూ.7500 చెల్లించాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రభుత్వంలో వ్యవసాయంకు సంబందించి సమాచారం అంతా ఉన్నా కేవలం రైతు భరోసా ఇచ్చేందుకు కాలయాపన చేయడం రైతులకు ద్రోహం చేసినట్లే అవుతుంది. రైతులు తమ సాదక బాధలు చెప్పి పరిష్కారం కోసం వస్తె అనుమతి లేదని ఆరుబయట రైతులను అడ్డుకోవడాని బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నద రాష్ట్రంలో విద్యార్థులు,నిరుద్యోగులు తమ ఉద్యోగాల కోసం నిరసనలు ధర్నాలు చేస్తుంటే.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు తమ జీతాల కోసం అల్లాడుతుంటే రైతు భీమా, రైతు బంధు, రైతు రుణా మాఫీ అందక కరువుతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే....రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కాంట్రాక్టు ఉద్యోగులు జీతాలు లేకుండా అలాడిపోతుంటే..... రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజలు ఉద్యమిస్తుంటే. రైతులను నట్టేట ముంచేందుకు హెలికాప్టర్లో ప్రయాణిస్తూ ఏ.సి రూములలో కూర్చుని అభిప్రాయ సేకరణ పేరిట ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని బి.ఆర్.ఎస్ పార్టీ హెచ్చరిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అందరి రైతులకు పరిమితి లేకుండా సాగులో ఉన్న ప్రతీ గుంటకు రైతు భరోసా ఇవ్వాలని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని రైతు కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలని షరతులు లేకుండా 2లక్షల ఋణ మాఫీ చేయాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో రైతులు ప్రజా సంఘాల మద్దతుతో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు

# ఘనంగా పూరీ జగన్నాథ్ రథయాత్ర





**-రథయాత్రకు దారి పడుగున మహా హారతులతో మహిళలు ఘన స్వాగతం**
**-ప్రధాన ఆకర్షణగా మహిళల కోలాటాలు, సాంస్కృతిక నృత్యాలు**
**-చూపురులను ఆకట్టుకున్న విదేశీ వనితలు**
**-అయ్యప్ప కొండ నుంచి ప్రారంభమైన రథయాత్ర**

ఆమనగల్లు జూన్ 12 (చైతన్య గళం):
ఆమనగల్లు పట్టణంలోని శ్రీ శ్రీ అయ్యప్ప కొండ నుంచి శుక్రవారం పూరి జగన్నాథ్ శ్రీ కృష్ణుడి రథయాత్ర ప్రారంభమైంది ఈ రథయాత్రను పురప్రముఖులు హాజరై ప్రారంభించారు. ఈ రథయాత్ర పట్టణంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా కోలాటాలు సాంస్కృతిక నృత్యాలు మధ్య సాగి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు రథయాత్ర కొనసాగింది అనంతరం దేవాలయంలో పూజలు, ప్రవచనాలు, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ రథయాత్రకు పట్టణంలో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. రథయాత్ర వెంబడి విదేశీ వనితలు సాంస్కృతిక ప్రదర్శన చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా రథయాత్ర పాపి శెట్టి రాము మాట్లాడుతూ కుకట్పల్లి ఇస్కాన్ టెంపుల్ వారి సాజన్యంతో ఈ రథయాత్ర ఆమంగల్ పట్టణానికి చేరుకుందని ఆయన తెలిపారు. రథయాత్రకు సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై వెంకట్, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి అనురాధ, రథయాత్ర కన్వీనర్ తాళజి వెంకటయ్య, టిఆర్ఎస్, బిజెపి మున్సిపల్ చైర్మన్ నైనావత్ పత్యానాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, పట్టణ ప్రముఖులు చేకుల లక్ష్మణ్, రామ్మోహన్, ఎంగలి బాలకృష్ణయ్య, అప్పం శీను, అప్పం భద్రయ్య, రమేష్, మోహన్ రెడ్డి, కృష్ణా నాయక్, దాస్యం వంశీ, అప్పి, మహిళలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన మిషన్ భగీరథ కార్మికులు



వనపర్తి జులై 12 (చైతన్య గళం):
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్మికులు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మిక సంఘం (AITUC అనుబంధం) జిల్లా కన్వీనర్ మేడిపల్లి రఘు మాట్లాడుతూ. మిషన్ భగరిథ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ పథకంలో 17000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అందులో సంపు ఆపరేటర్లు, లైన్మె హెల్పర్లు, సూపర్వైజర్లుగా తదితర వృత్తులలో పనిచేస్తున్న వారంతా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు చెందిన వారమే ఎక్కువ మంది ఉన్నాం.2016 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకం పనిచేస్తున్నామని. ఇంత చాకిరి చేసిన మాకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు కానీ, జీవో నెం. 60ని అమలు చేయకుండా కాంట్రాక్ట్ తీసుకున్న కంపెనీలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అనేక కంపెనీలలో ఒకే రకమైన వేతనం చెల్లించడం లేదు. నెలకు రూ.8000/- వేల నుండి రూ. 10,000/- వరకు చెల్లిస్తున్నారు. పీఎఫ్. ఈయస్ ఐ, బోనస్, వారంతపు సెలవులు కూడా అన్ని కంపేనీలు అమలు చేయడం లేదు. ఇచ్చె కొద్దిపాటి వేతనంతో కుటుంబంను నెట్టుకొస్తున్నామని అలాగే కనీస వేతనం కూడా సక్రమంగా చెల్లించడం లేదని వేతనాలు పెరుగక అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామన్నారు.మంత్రివర్యులు జ్యోక్యం చేసుకుని మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని.గతంలో మేఘ.చల్లా. గజ. కంపెనీల యాజమనులు, మిషన్ భగీరథ పథకం అధికారులు.కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్ జరిగినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి పరిష్కారం లభించలేదు. గతంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్త వారంరోజులు మిషన్ భగీరథ పంపులు బందు చేసి సమ్మె చేయడం కూడా జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు.తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లాలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులను రెగ్యూలర్ చేయాలి. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న వారందరికి కనీస వేతనం రూ. 26,000/- ఇవ్వాలని.మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే రూ.25 లక్షలు ఇవ్వాలని
Go నెబర్ 60 ని అమలు చేయాలని. కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ.బోనస్. ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం అక్కడే ఉన్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు (AITUC ) నాయకులు.రవీందర్.రామకృష్ణ.కర్ణాకర్. శ్రీను.కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.